## హంద్రీనీవాలైనింగ్ పనులను ఆపాలి డిస్ట్రిబ్యూటర్లు ఏర్పాటు చేసి కరువు సీమను కాపాడాలి

లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరచాలి

మిర్చి, కందులు, గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.



అనంతపురం జిల్లా : ఉరవకొండ దేవాంగ కళ్యాణ మండపం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి గురువారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ . రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా ఛాయాపురం పర్యటనను దృష్టిలో ఉంచుకొని హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను ఆపి వేయాలన్నారు డిస్ట్రిబ్యూటర్ ఏర్పాటు చేసి కరువు రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతపురం జిల్లాలో మిర్చి కంది పంటలు సాగు చేసిన రైతన్నలు ఆర్తనాధాలను ధరలు లేక విలువలు ఆడుతున్న రైతులను ఆదుకోవాలి అని ప్రభుత్వ మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లైనింగ్ పనులను ఆపకుండా ప్రారంభిస్తే ఎదుర్కోవడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ సోనియా శీనా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బ్యాల ప్రసాద్, అబ్బాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లాలోని విద్యాసంస్థల ఫ్లెక్సీలను, ఎల్ఈడి బ్యానర్లను, పెద్ద పెద్ద హెూల్డింగ్స్ లను తొలగించాలి



కర్నూలు : నిబంధనలుకు విరుద్ధంగా కర్నూల్ నగరంలో కార్పొరేట్,ప్రవేట్ విద్యా సంస్థలకు సంబంధించిన ఫ్లెక్సీలను,హెూల్డింగులను,ఎల్ఈడి బ్యానర్లను తొలగించాలని విద్యార్థి సంఘాలు నాయకులు మున్సిపాలిటీ కమిషనర్ కి కలిసి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా వారు కమిషనర్ కి తెలియజేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కలర్ కలర్ ఫ్లెక్సీలతో ముందస్తు అక్రమ అడ్మిషన్లు, ప్రచారాలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల బ్యానర్లను తొలగించాలి పట్టణంలో పెద్దపెద్ద హెూల్డింగ్స్ ను,ఎల్ఈడి బ్యానర్లను తొలగించాలని అలాగే చాలాసార్లు విద్యాశాఖ అధికారి కి కంప్లేట్ చేసిన ఏ విధమైన స్పందన లేదు అందుకుగాను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిన్న సి క్యాంపులో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలైన హెూల్డర్లను తొలగించి కాల్చడం జరిగింది అలాగే ఈరోజు మున్సిపల్ కమిషనర్ ని కలిసి వివరించడం జరిగింది. ఏ విధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు హెూల్డింగ్లకు కటౌట్లకు పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించడం జరిగింది. మున్సిపాలిటీ అధికారులు ప్రవేట్ విద్యాసంస్థలు తో కుమ్మక్కయి తోచినంత డబ్బులు దండుకొని పెద్దపెద్ద బ్యానర్లు కటౌట్లు పెట్టి పేద విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభవాలకు గురి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో అశోక్ మధు రమణ పాల్గొన్నారు.విద్యార్థి సంఘాలుగా కమిషనర్ నీ కోరారు.

## వివాహ వేదికకు హాజరై డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి



అనంతపురం జిల్లా : ఉరవకొండ మండలం బూదగవి గ్రామం వైయస్సార్సీపి నాయకులు ప్రభాకర్ వివాహ వేదుకకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వ దించిన కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి గ్రామంలో వివాహ వేదుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## టిడిపి నేతలపై అక్రమ కేసులను ఎత్తివేయాలి..!!

పార్టీ కోసం కష్టపడ్డ వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి..!!

రాష్ట్ర ఐటీ మంత్రి లోకేష్ ను కోరిన సర్పంచ్ దొరబాబు నాయుడు



కే వి బి పురం : రాష్ట్ర విద్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి లోకేష్ రెండు రోజుల పర్యటన నిమిత్తం సత్య వేదుకురావడంతో గురువారం కేవీబీ పురం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తిమ్మసముద్రం సర్పంచ్ ఎర్రం దొరబాబు నాయుడు మంత్రి లోకేష్ ను ప్రత్యేకంగా కలిశారు. గత ప్రభుత్వంలో టిడిపి నేతలపై అక్రమ కేసులు బనాయించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపి కేసులను ఎత్తివేయాలని కోరారు. అదేవిధంగా పార్టీలో అంకితభావంతో పనిచేసే వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని మంత్రి లోకేష్ ను సర్పంచి దొరబాబు నాయుడు కోరారు. దీంతో సానుకూలంగా మంత్రి లోకేష్ స్పందించినట్లు సర్పంచి దొరబాబు నాయుడు తెలిపారు. నామినేటెడ్ పోస్టులు పార్టీ కమిటీ గుర్తిస్తుందని తెలిపినట్లు దొరబాబు నాయుడు వెల్లడించారు.

## ఏపీ మోడల్ స్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ హామీ

ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ అవసరం సురేష్ రెడ్డి



కే వి బి పురం : రాష్ట్ర విద్యాశాఖ ఐటీ మంత్రి నారా లోకేష్ సత్యవేడు పర్యటనలో భాగంగా గురువారం తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి కే వి బి పురం ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ అవసరం సురేష్ రెడ్డి మంత్రి లోకేష్ తో ప్రత్యేకంగా భేటీ నిర్వహించారు. నియోజకవర్గంలోని కేవీబీపురం మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ అనేక మండలాల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యర్థిస్తున్న నేపథ్యంలో వసతుల కొరతను మంత్రి లోకేష్ కు సురేష్ రెడ్డి వివరించారు. మౌలిక వస్తువులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. వాట్సాప్ ద్వారా మోడల్ స్కూల్ పరిస్థితిని మంత్రి లోకేష్ కు చైర్మన్ సురేష్ రెడ్డి చూసి వివరించారు దీంతో స్పందించిన మంత్రి ఏపీ మోడల్ స్కూల్ మౌలిక వస్తువులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు సురేష్ రెడ్డి తెలిపారు.

# వైసిపి చీఫ్ జగన్ ను తాడేపల్లి లో కలిసిన ఎంపీటీసీ అను రాజేష్ కుటుంబం..!!

కుటుంబం మొత్తం జగన్ ను కలవాలని విజయవాడ చేరిక..!!

పార్టీ చీఫ్ జగన్ ను కలిసిన ఆనందాన్ని జీవితంలో మర్చిపోము..!!

వైసిపి పార్టీ దళిత నేత రాజేష్



కే వి బి పురం : విజయవాడ లోని తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కెవిబిపురం మండలం పెరిందేశం ఎంపీటీసీ (వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ) వి. అను కుటుంబ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తన చాంబర్లో ప్రత్యేకంగా కలుసుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానం మాజీ ముఖ్యమంత్రి



జగన్మోహన్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో కుటుంబ సభ్యులు అందరూ జగన్మోహన్ రెడ్డిని కలుసుకున్నట్లు ఎంపీటీసీ అను జీవిత భాగస్వామి వి. రాజేష్ తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా కేవీబీ పురం మండల పార్టీ కన్వీనర్ గవర్ల కృష్ణయ్య తో కలిసి పార్టీ అభివృద్ధి కొరకు పార్టీ గెలుపు కొరకు పనిచేసినట్లు రాజేష్ తెలిపారు. దీంతో కన్వీనర్ కృష్ణయ్య ప్రోత్సాహంతో ఎంపీటీసీగా అను మెజార్టీతో గెలవడం జరిగిందని రాజేష్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కుటుంబ సభ్యులతో కలుసుకోవాలని ఎన్నోసార్లు ప్రయత్నించినప్పటికీ కుదరకపోవడంతో తిరుపతి పార్లమెంటు ఎంపీ గురుమూర్తి మరియు సత్యవేడు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి నూక తోటి రాజేష్ కెవిబిపురం మండల పార్టీ కన్వీనర్ గవర్ల కృష్ణయ్య ప్రోత్సాహంతో విజయవాడలోని తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో కుటుంబ సభ్యులతో వైయస్ జగన్మోహన్ రెడ్డి తో కలవడం జరిగిందని రాజేష్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ఆప్యాయంగా మాట్లాడడం జరిగిందని ప్రోత్సహించడం జరిగిందని ఆ సంఘటనను జీవితంలో మా కుటుంబ మర్చిపోదని తెలిపారు. సందర్భంగా కన్వీనర్ కృష్ణయ్యకు సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి నూక తోటి రాజేష్ కు తిరుపతి పార్లమెంటు ఎంపీ గురుమూర్తి కి జీవితాంతం రుణపడి మా కుటుంబం ఉంటుందని రాజేష్ తెలిపారు. కే వి బి పురం మండలంలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో పదివేల మెజారిటీని అదేవిధంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో కేవీబీ పురంలో వైసిపి మెజార్టీని కన్వీనర్ కృష్ణయ్య సారధ్యంలో సాధించినట్లు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలిపినట్లు రాజేష్ తెలిపారు. ఈ భేటీ లో రాజేష్ అను ల కుమార్తె వి. కావ్య, రాజేష్ వదిన అనిత లు ఉన్నారు.

## కే వి బి పురం మండలానికి మంత్రి లోకేష్ చేతుల మీదుగా 15 మందికి ఉత్తమ కార్యకర్త అవార్డు అంత చేత.

కెవిబిపురం : 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన 15 మందికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్త అవార్డులు



అందుకున్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రెండు రోజుల పర్యటన నిమిత్తం సత్యవేడు లో పర్యటించిన సంగతి పాఠకులకు



విధితమే. శ్రీ సిటీ లోని ఎల్ జి ఎలక్ట్రానిక్స్ భూమి పూజ, సత్యవేడు లో సమన్వయకర్తల సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. సత్యవేడు నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో 57 మందికి ఉత్తమ కార్యకర్త అవార్డులను మంత్రి లోకేష్ ప్రధానం చేశారు ఇందులో కే వి బి పురం మండలానికి 15 మందికి ఉత్తమ కార్యకర్త అవార్డును మంత్రి లోకేష్ ప్రధానం చేశారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో పార్టీ విజయానికి









అంకితభావంతో కష్టపడినందుకు, బూత్ కమిటీ ఇన్చార్జిలుగా పడిన





కష్టాలకు గుర్తింపుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా ఉత్తమ కార్యకర్త అవార్డు మరియు ప్రశంస అందుకోవడం ఆనందంగా ఉందని అవార్డు గ్రహీతలు తెలిపారు.

## మా ఐక్యతే మా బలం అంటూ సంబరాలు చేసుకున్న ముస్లింలు



పెహల్గావ్ పర్యటకులపై ఉగ్రవాదులు చేసిన దాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్తాన్ లోని ఉగ్రవాదు స్థావరాలపై దాడిని విజయవంతంగా పూర్తి చేసింది. ఉగ్రవాదుల స్థావరాలపై దాడి చేయడంలో కీలక పాత్ర పోషించిన కమాండర్ సోఫియా ఖురేషి మరియు లెఫ్టినెంట్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ అనే ఇద్దరు మహిళలు ప్రముఖపాత్రను పోషించడం ఈ ఆపరేషన్ ను ఆపరేషన్ సింధూర్ అనే పేరుతో చేసి తమ సింధూరలకు దూరమైన తమ సాటి మహిళలకు న్యాయం చేశారని చెప్పాలి. భారతదేశ మహిళల సింధూరాన్ని దూరం చేసిన పాక్ ఉగ్రముఖలకు భారత సైన్యంలోని వీర మహిళా మణులు బుద్ధి చెప్పడం గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి గారి అధ్యక్షతన మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యాలయం ఎదుట ఈరోజు సాయంత్రం 4:30 గంటలకు 100 అడుగుల త్రివర్ణ పతాకంతో మనవహారాన్ని ఏర్పాటు చేసి వాహనదారులకు పాదచార్లకు స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఫారూఖ్ షిబ్లి మాట్లాడుతూ మన ఐక్యతే మన బలం మన భారతదేశ బలం అని అన్నారు. మహిళల సింధూరాన్ని చెరిపిన వారిపై మన దేశ మహిళలే ప్రతీకారం తీర్చుకున్నారని, నీవు ముస్లిమా అని అడిగి హిందువుల ప్రాణాలు తీసినందుకు సోఫియా ఖురేషి అనే ఒక ముస్లిం సోదరి ఉగ్రవాద పావరాలను టార్గెట్ చేసిందని, సిక్కులు మా దేశంపై దాడి చేయరు అని వారిని విడగొట్టే ప్రయత్నం చేసిన పాక్ ఆర్మీకి మరో సిక్కు సోదరి వ్యోమికా సింగ్ బుద్ధి చెప్పిందని నీవు హిందువా నీవు ముస్లిమా అంటూ మా మధ్య హిందూ ముస్లిం అని అగాధాలను సృష్టించాలని చూస్తే ఎవరినైనా అదఃపాతాళానికి తొక్కేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఓ దేవుడా మమల్ని రక్షించు.. భారత దేశం మమ్మల్ని వదిలి పెట్టదు అంటూ ఏడ్చిన పాక్ ఎంపీ తాహిర్ ఇక్బాల్..

పాకిస్తాన్ పార్లమెంటులో మాజీ సైనిక అధికారి, ఎంపీ తాహిర్ ఇక్బాల్ అకస్మాత్తుగా భావోద్వేగానికి గురై ఏడవడం ప్రారంభించాడు. దీంతో పాకిస్తాన్ పార్లమెంటులో నిశ్శబ్దం అలుముకుంది. పాకిస్తాన్, ఆక్రమిత కాశ్మీర్ లో భారతదేశం జరిపిన సిందూర్ దాడి తర్వాత పాకిస్తాన్‌లో భయానక వాతావరణం నెలకొంది. పార్లమెంటులో భద్రతపై చర్చ జరుగుతుండగా.. తాహిర్ ఇక్బాల్, 'అల్లాహ్ వారిని రక్షించాలని నేను ప్రార్థిస్తున్నాను' అని అన్నాడు. తాహిర్ ఇక్బాల్ ప్రకటన పాకిస్తాన్‌లో పెరుగుతున్న అభద్రత, రాజకీయ అస్థిరతను ప్రతిబింబిస్తుంది. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ దాడి పాకిస్తాన్ అధికార వ్యవస్థను కుదిపేసింది. ఆ దాడి ఖచ్చితమైనది, పరిమితమైనది. అయితే నిర్ణయాత్మకమైనది. ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని జరిపింది. పార్లమెంటులో దీనిపై చర్చ జరుగుతుండగా ఇక్బాల్ తన అభిప్రాయాన్ని చెబుతూ ఏడవడం ప్రారంభించాడు. ఆయన ప్రకటన పాకిస్తాన్ లో మాత్రమే కాదు భారతదేశంలో కూడా వైరల్ అవుతోంది.

### ఆర్మీ మేజర్ గా పని చేసిన తాహిర్ ఇక్బాల్

పాకిస్తాన్ సైన్యంలో మేజర్‌గా పనిచేసిన తాహిర్ ఇక్బాల్.. తరువాత రాజకీయాల్లోకి ప్రవేశించి అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. పార్టీతో పర్యావరణ మంత్రిగా, కాశ్మీర్ వ్యవహారాల మంత్రిగా, ఆ తర్వాత గా పనిచేశారు. 2002, 2013 ఎన్నికల్లో ఆయన చక్వాల్ నియోజక వర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిచారు. అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడైన తాహిర్ ఇక్బాల్ పాకిస్తాన్ పార్లమెంటులో ఇలా ఏడవడంతో ఆ దేశంలో ప్రజా ప్రతినిధులలో కూడా యుద్ధ భయం ఎలా ఉందొ అనేది తెలుస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు.

### అప్రమత్తమైన పాక్ సైన్యం




ఆపరేషన్ సిందూర్ దాడి తర్వాత పాకిస్తాన్‌లో గందరగోళం నెలకొంది. దేశంలో భద్రతకు సంబంధించిన ఆందోళన వ్యాపించింది. సైన్యాన్ని అప్రమత్తం చేశారు. ప్రతిపక్షం భారతదేశంపై స్పందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోంది. అయితే ఆర్థిక సంక్షోభం, అంతర్గత అస్థిరత, ప్రపంచవ్యాప్తంగా ఒంటరి అయిన కారణంగా.. పాకిస్తాన్ ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితుల్లో ఏమి చెయ్యాలో తెలియక అటు ఇటు కానీ ఆలోచనలతో ఊగిసలాడుతోంది. అయితే తాహిర్ ఇక్బాల్ వంటి వ్యక్తుల మనోభావాలు పార్లమెంటులో బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు.

### పాకిస్తాన్ ఉగ్రవాద ఆలోచనపై దాడి చేయండి

భారతదేశం రచించిన ఈ వ్యూహం ఉగ్రవాద సంస్థలను మాత్రమే కాదు పాకిస్తాన్ రాజకీయ నేతల ఆలోచనలను కూడా ప్రభావితం చేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వ ప్రతినిధులు తమ ప్రకటనలలో బలాన్ని ప్రదర్శిస్తుండగా.. అంతర్గతంగా వ్యవస్థ భయం, ఒత్తిడిలో ఉంది. సిందూర్ దాడి తర్వాత పాకిస్తాన్ ప్రభుత్వం భయపడుతోందని తాహిర్ ఇక్బాల్ ప్రతిచర్య స్పష్టంగా ప్రపంచానికి చూపిస్తోంది

